ఆలయంలో పూర్ణాహుతి చేస్తున్న అర్చకులు

ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

కాళేశ్వరం నుంచి తిరుగు ముఖం పట్టిన భక్తులు

కాళేశ్వరం, మార్చి 9 : శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ఉత్సవాలు ముగిశాయి. మూడు రోజుల పాటు మూడు రాష్ట్రాల నుంచి సుమారు 2.30 లక్షల మంది భక్తులు హాజరై శివ పార్వతులను దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం ప్రత్యేక పూజలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే ఆదిముక్తీశ్వరుడి కల్యాణాన్ని పూజారులు కనుల పండువగా నిర్వహించారు. ఎంపీటీసీ మమత, ఆలయ ఈవో మారుతి, ధర్మకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. చివ రి రోజు వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి గోదావరిలో స్నానాలు చేసి, అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.

గ్యాస్ సబ్సిడీ కోసం ఈ-కేవైసీ చేయించుకోవాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

భూపాలపల్లి రూరల్, మార్చి 9: మహాలక్ష్మి పథకానికి సబ్సిడీ పొందేందుకు గ్యాస్ కనెక్షన్ కలిగిన లబ్ధిదారులు ఈ-కేవైసీ చేయించుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం అదనపు కలెక్టర్ తన చాంబర్‌లో ఈ-కేవైసీ ప్రక్రియపై గ్యాస్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు తమ రేషన్ కార్డు, ఆధార్, గ్యాస్ కనెక్షన్ నంబర్, బ్యాంక్ అకౌంట్, సెల్ ఫోన్ నంబర్లతో గ్యాస్ ఏజెన్సీ వద్ద ఈ-కేవైసీ చేయించాలన్నారు. ప్రజలకు అవగాహన కోసం ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ డీఎం రాఘవేందర్, జిల్లాలోని వివిధ గ్యాస్ ఏజెన్సీల డీలర్లు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు జాగృతి ఆర్థిక సాయం

రమేశ్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న రవీందర్‌నాయక్

ములుగు రూరల్, మార్చి 9 : మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కుంచం రమేశ్ క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు పోరిక రవీందర్‌నాయక్ శనివారం ఆయన ఇంటికి వెళ్లి చికిత్స కోసం రూ.5 వేలు అందజేశారు. రమేశ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని చికిత్సకు అవసరమయ్యే వైద్య సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

శ్రీ లక్ష్మి గణపతి రియల్ ఎస్టేట్స్
★రామన్నపేటలో 204 G+2, 95 Lakhs, 204 కమర్షియల్ 1.65 Co., 181 ఓపెన్ ప్లాట్ 60 Lakhs, 25 గజాల కమర్షియల్ 16 Lakhs, ఓపెన్ 4 ప్లాట్స్, 20 గజాలు, 153 గజాలు, 1.50 Co.,. Cell: 9912244025, 9292104080.
NTW-323176

HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City
బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

HOUSE FOR SALE

★కాజీపేట, సిద్ధార్థ నగర్, స్ట్రీట్ నెం.5లో గల H.No. 1-1-909, (181 Sq. Yards. ఇల్లుతో కలిపి) అమ్మబడును. సెల్: 8106019882, 8096677123.
NTW-323177

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్
★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ, మాకు డెవలప్‌మెంట్ ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి.
సంప్ర: 9394326111, 7981174745.
NTW-00

కోర్టు కేసులు
★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా?
NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777.
NT-311861

CHANGE OF NAME
★I, MAHEMOODA BEGUM, W/o. SYED MUSTAFA HUSSAIN (New Name), previously called MAHAMOODA BEGUM (Old Name), R/o. H.No. 2-7-915/1/A/1, Alipura, Subedari, HNK City & Dist., T.S., India, and solemnly declare.
NTW-00

CHANGE OF NAME
★I, KANDUKURI SANDHYA (New Name), previously called KORUTLA SANDHYA (Old Name) W/o. KANDUKURI YUGENDRA CHARY, R/o. H.No. 5-8-203 to 207, Flat No. 304, Ramaiah Residency, Kishanpura, Near CDU, HNK Dist., and solemnly declare.
NTW-00

WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- 'కల్యాణ లక్ష్మి' చెక్కుల పంపిణీ

భూపాలపల్లి రూరల్ : కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, మార్చి 9: పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ, రూరల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 75 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి నెరవేర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం

మహిళా దినోత్సవాన్ని కలెక్టరేట్‌లోని స్త్రీ, శిశు సంక్షేమ దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధిస్తుందన్నారు. స్త్రీ,శిశు సంక్షేమ అధికారి నాగేశ్వరరావు, జడ్పీసీఈవో విజయలక్ష్మి, సీపీవో సామ్యూల్, సీడీపీవో అవంతిక పాల్గొన్నారు.

ప్రాంతీయ వైద్యశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

భూపాలపల్లి సింగరేణి ఏరియా ప్రాంతీయ వైద్యశాలలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం ఆ వైద్యశాలలో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్ సెంటర్‌ను ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు వెంకట్రామరెడ్డి, ఎస్ కవీంద్ర, ఎస్ పద్మజ, ఎస్ జ్యోతి, అధికార ప్రతినిధి తుకారాం, గుర్తింపు సంఘం నాయకులు రాజ్‌కుమార్, ప్రాతినిధ్య సంఘం నాయకులు జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చిట్యాల/టేకుమట్ల : గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బస్టాండ్ సీసీ రోడ్, కాంపౌండ్ వాల్, జూకల్, జడల్‌పేటల్లో మహిళా సమైక్య భవన, నిర్మాణాలు, వెంచరామిలో జీపీ, పాఠశాల ప్రహరీ రూ.80 లక్షల పనులకు శంకుస్థాపన చేశారు. అందుకుతండాలో రూ.20 లక్షలతో నిర్మించిన జీపీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, తహసీల్దార్ మొయినుద్దీన్, ఎంపీడీవో రామయ్య, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ, ఓరం సమ్మన్న, రాజ్‌మహ్మద్ పాల్గొన్నారు. టేకుమట్ల మండలంలోని పలు అభివృద్ధి పనుల కు ఎమ్మెల్యే శంపస్థాపన చేశారు. వెలిశాలలో పీహెచ్‌సీ ప్రహరీ, 108 వాహనం పార్కింగ్ కోసం షెడ్డు, కబరస్తాన్ చుట్టూ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే టేకుమట్ల నుంచి అంకుషాపూర్, సోమనపల్లి, సుబ్బక్కపల్లి మీదుగా, చిట్యాల మండలం నవాబుపేట వరకు రూ. 2 కోట్లతో నిర్మించే తారు రోడ్డు పనులకు శంపస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, కృష్ణారెడ్డి, సంపత్, వంగ నరేశ్ పాల్గొన్నారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి : మండలంలోని కొర్కిశాల కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో ఆట స్థలం, గణేశ్‌పల్లి జీపీ, ఎల్లారెడ్డిపల్లె నాగమ్మ గుడి ప్రహరీ నిర్మాణం, మొట్లపల్లిలో మహిళా సమాఖ్య భవన ఏర్పాటు, బంగ్లపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు పలు పనులకు ఎమ్మెల్యే సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. జడ్పీటీసీ సదయ్య, ఎంపీపీ సుజాతా సంజీవరెడ్డి, మండల ప్రత్యేకాధికారి సునీత, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో జోత్స్న, ఎర్రబెల్లి పున్నం చందర్‌రావు పాల్గొన్నారు.

ఎస్‌డీ నిధుల విడుదల

- అభివృద్ధి పనుల కోసం రూ.5.27 కోట్లు మంజూరు
- జీవో జారీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, మార్చి 9 (నమస్తే తెలంగాణ): ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) నిధులను విడుదల చేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ద్వారా ప్రతి నియోజకవర్గానికి వచ్చే రూ.10కోట్ల నుంచి రూ.5కోట్ల 27లక్షల 50వేలు వివిధ పనులకు మంజూరు చేశారు. ఇందులో 18 ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రూ.96 లక్షలు, 21 ప్రాంతాల్లో తాగునీటి పనులకు రూ.50.50లక్షలు విడుదల చేశారు. దేవాలయాలు, డైనేజీలు, ఇతర పనుల కోసం 73 ప్రాంతాలకు రూ.4.26 కోట్లు మంజూరు చేశారు. ఈ పనులను పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంట్రా, టీఎస్ ఈడబ్ల్యూ ఐడీసీ విభాగాల ద్వారా పూర్తి చేయాలని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కన్నుల పండువగా శివ పార్వతుల కల్యాణం

ప్రత్యేక పూజలు చేసిన ములుగు జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

శివ పార్వతుల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

వాజేడు/ వెంకటాపురం (నూగూరు), మార్చి 9 : వాజేడు మండలం ప్రగళ్లపల్లి కాశీ ఉమారామలింగేశ్వర స్వామి, వెంకటాపురం (నూగూరు) మండలం ఉమారామాలింగేశ్వర స్వామి ఆలయంలో శివ పార్వతుల కల్యాణం శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణ తంతు నిర్వహించారు. ప్రగళ్లపల్లిలో గ్రామ దేవత ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వేదపండితులు శ్రీ కొండురి సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో శుక్రవారంరాత్రి 12 గంటలకు మాంగళ్య ధారణ కార్యక్రమం కన్నులపండుగగా నిర్వహించారు. చిట్టెం ఈశ్వర్‌రావు-లక్ష్మీకస్తూరి దంపతుల ఆధ్వర్యంలో వెయ్యి మందికి అన్నదానం నిర్వహించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని భక్తులు వెంకటాపురం, వాజేడు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. స్వామివారి సన్నిధిలో కొంత మంది జంటలు వివాహాలు చేసుకున్నారు. సాయం త్రం ఉత్సవమూర్తుల విగ్రహాలను పల్లకీలో ట్రాక్టర్ ద్వారా పూసూరు గోదావరి నది వద్దకు తీసుకొచ్చి జ లాలతో విగ్రహాలను శుద్ధి చేసి ఊరేగింపు నిర్వహించా రు. అనంతరం ఆలయం వద్ద దొంగల దోపు కార్యక్ర మం నిర్వహించారు. జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, జగదీశ్ దంపతులతో పాటు గ్రామస్తులు పూసం నరేశ్‌కుమార్, పాయం శంకర్‌దయాళ్, ఎట్టి బాబురావు, ఎం విజయబాబు, పీ సుగుణరావు, ఈ రామకృష్ణ, జయబాబు, వినోద్, కృష్ణ , ఉసికలేటి మణికుమార్, నాగరాజు, రాంబాబు, నర్సింహరావు, బొత్తరావు, కోటేశ్వర్‌రావు, వెంకటాపురం (నూ) ఆలయ కమిటీ సభ్యులు దనపనేని వెంకటేశ్వర్లు, మంచన నర్సింహారావు, వీ లక్ష్మీనారాయణ, కొమనపల్లి వెంకటేశ్వర్లు, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

రామప్పలో ఘనంగా దీపోత్సవం

- రెండో రోజు వైభవంగా ఉత్సవాలు
- అగ్నిగుండాలకు అంకురార్పణ

పూజలు చేస్తున్న భక్తులు

వెంకటాపూర్, మార్చి 9 : శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామప్పలో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. రెండో రోజు సుప్రభాతం, గణపతి పూజ, అభిషేకాలు, వీరభద్ర పల్లేరం, సాయంత్రం భద్రకాళి పూజ, సహస్రనామార్చన, బలిహరణ నిర్వహించారు. రాత్రి 9 గంటలకు దీపోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ రామలింగేశ్వరుడికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయంలోని మామిడిచెట్టు కింద భక్తులు కొబ్బరికాయలు కొట్టి దీపాలను వెలిగించారు. లింగోద్భవకాలంలో రామలింగేశ్వరుడికి భక్తులు మహానాస్యపూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

అగ్నిగుండాల కోసం దీపోత్సవం

రామప్ప ఆలయంలో ప్రత్యేకంగా జరిగే అగ్నిగుండాల కార్యక్రమానికి అంకురార్పణ కార్యక్రమాన్ని వేద పండితులు, ఆలయ అర్చకులు శనివారం రాత్రి 9 గంటలకు ప్రారంభించి దీపోత్సవం నిర్వహించారు. ముందుగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రెండో రోజూ వైద్య శిబిరం

ఆలయ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది భక్తులకు పరీక్షలు చేసి మందులను పంపణీ చేశారు. డీఎంహెచ్‌వో అల్లం అప్పయ్య తనిఖీ చేసి భక్తులకు మైరుగైన వైద్యం అందించాలని, అవసరమైతే 108 ద్వారా ములుగు ప్రభుత్వ దవాఖానకు రోగులను తరలించాలని సూచించారు. సీహెచ్‌వో సదానందం, ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో వేగం పెంచాలి

ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ

వెంకటాపురం(నూగూరు), మార్చి 9 : నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ శ్రీజ పంచాయతీ కార్యదర్శికి సూచించారు. శనివారం ఆమె మండలకేంద్రంలో మంచి నీటి పైప్‌లైన్ మరమ్మతులను పరిశీలించారు. అనంతరం వెంకటాపురం మేజర్ పంచాయతీలోని నర్సరీని తనిఖీ చేశారు. అధిక శాతం మొక్కలు బతికేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 7 నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక తాగు నీటి సరఫరా కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లోని మంచి నీటి పథకాలు, పైప్‌లైన్ మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ఉన్నారు.

మాట్లాడుతున్న చైర్ పర్సన్ వెంకటరాణి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మున్సిపాలిటీ చైర్ పర్సన్ వెంకటరాణి

కృష్ణకాలనీ, మార్చి 9 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు అన్నారు. శనివారం భూపాలపల్లిలోని మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం మహిళా పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, కమిషనర్ రాజేశ్వర్, మహిళా కౌన్సిలర్లు, మెపా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంగపేటలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి పర్యటన

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న లక్ష్మీనర్సింహరావు

మంగపేట మార్చి 9 : మండలంలో శనివారం బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు పర్యటించారు. బీఆర్ఎస్ మంగపేట గ్రామ అధ్యక్షుడు నూనె లింగయ్య కుమారుడి వివాహం ఇటీవల కాగా, నూతన దంపతులను ఆశీర్వదించారు. మాజీ జడ్పీటీసీ, పార్టీ సీనియర్ నాయకుడు సిద్దంశెట్టి వైకుంఠం తల్లి జయలక్ష్మి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నర్సింహాసాగర్ పంచాయతీ పరిధి శనగకుంటలో పెద్దల దేవేందర్ ఇల్లు ఇటీవల కాలిపోగా రూ.10వేల సాయం అందించారు. ఆరెళ్ల దేవేందర్ గుండె శస్త్రచికిత్స చేయించుకోగా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మల్లూరు దేవస్థాన చైర్మన్ ముకుందం, జిల్లా నాయకులు పచ్చా శేషగిరిరావు, తాటి కృష్ణ , కూర్నన్‌అలీ, చిట్టిమల్ల సమ్మయ్య, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, పార్వతి, నర్సింహరావు, శ్రీనివాస్‌యాదవ్, భాస్కర్‌బాబు, రఘు, వెంకటేశ్, రాణాప్రతాప్‌రెడ్డి, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి ఉన్నారు.

పాములను చంపొద్దు

పాము వివరాలను డీఎఫ్‌వోకు తెలుపుతున్న ఫ్రెండ్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ సభ్యుడు

ములుగురూరల్, మార్చి 9 : నివాస ప్రాంతాలు, వ్యవసాయ క్షేత్రాల్లో పాములు కనిపిస్తే వాటిని చంపవద్దని, తమకు సమాచారం ఇవ్వాలని డీఎఫ్‌వో రాహుల్‌కిషన్ జాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో ఫ్రెండ్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ ఆధ్వర్యంలో విషపూరిత పాములు, విషం లేని పాములపై అటవీ శాఖ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ పాములపై ఫారెస్టు అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. విధుల్లో ఉన్నప్పుడు పాముల నుంచి ఎలా రక్షించుకోవాలనే దానిపై వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పట్టుకున్న 113 పాములను గోవిందరావుపేట మండలం పస్రా అటవీ ప్రాంతంలో వదిలినట్లు చెప్పారు. అనంతరం ఎఫ్‌ఆర్వో శంకర్ మాట్లాడుతూ పాములు కనిపిస్తే 98493 58923 నంబర్‌కు కానీ, స్థానిక సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

జాతీయ రహదారిపై పోలీసుల తనిఖీ

వాజేడు, మార్చి 9 : మండలంలో మావోయిస్టుల కరపత్రాలు వెలసిన నేపథ్యంలో పోలీసులు హై అలర్ట్ అయ్యారు. గుమ్మడిదొడ్డి గ్రామం వద్ద జాతీయ రహదారిపై శనివారం రాత్రి ఎస్సై చావాళ్ల వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో టీఎస్ఎస్‌పీ ఫోర్స్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు వివిధ ప్రాంతాలకు వచ్చిపోయే వాహనాల్లో సోదాలు చేశారు. అనుమానితులను ప్రశ్నించారు. పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు.

వైద్య రత్న అవార్డు గ్రహీతకు మంత్రి సన్మానం

కాటారం, మార్చి 9 : బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమంలో వైద్య రత్న -2024 అవార్డు పొందిన డాక్టర్ సుంకు రమేశ్‌ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శనివారం సన్మానించారు. ఈమేరకు మండలంలోని దన్వాడ గ్రామంలో రమేశ్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు అల్లాడి శ్రీనివాస్, చంద్రమౌళి, మహేశ్ జంగిల్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొవిజనల్ లిస్ట్‌పై అభ్యంతరాల స్వీకరణ

భూపాలపల్లి రూరల్, మార్చి 9: భూపాలపల్లి జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్‌లో ఉన్న 27 పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ లిస్ట్‌ను కలెక్టరేట్‌లోని నోటీస్ బోర్డు, www.bhoopalapally.telangana.gov.in ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో పెట్టినట్లు డీఎంహెచ్‌వో మధుసూదన్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే మార్చి 10తేదీన 5గంటలలోపు సంబంధిత పత్రాలతో డీఎంహెచ్‌వో ఆఫీస్‌లో అందజేయాలని తెలిపారు.

కాంగ్రెస్‌ను బహిష్కరించండి

వెంకటాపురం(నూగూరు), మార్చి 9 : ఏజెన్సీ ప్రాంతం నుంచి కాంగ్రెస్ పార్టీని బహిష్కరించాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. శనివారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1976లో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ రాజకీయం కోసం ఆదివాసీలను నిలువునా ముంచిందన్నారు. మహబూబాబాద్ ఎంపీ టిక్కెట్‌ను ఆదివాసీలకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. పూనెం ప్రతాప్, సూర్యం, వెంకట్ పాల్గొన్నారు.

12న సికింద్రాబాద్‌లో మహిళా సదస్సు

భూపాలపల్లి రూరల్, మార్చి 9: హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహిళా సదస్సుకు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మార్చి 12న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో లక్షమంది స్వయం సహాయక సంఘాల మహిళలతో మహిళా సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సదస్సుకు భూపాలపల్లి జిల్లా నుంచి మహిళలు వెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని మండలాల్లో ఎంపీడీవోలు పర్యవేక్షించాలని సూచించారు.

గణపేశ్వరుడికి ప్రత్యేక పూజలు

గణపురం, మార్చి 9 : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గణపేశ్వరుడికి పరకాలలోని లలితా నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ లలతాదేవి-రాజేశ్వరప్రసాద్ దంపతులు మహా అన్నపూజ నిర్వహించారు. ములుగు సీనియర్ సివిల్ జడ్జి తుమ్మల మాధవి స్వామివారికి పూజలు చేశారు. భక్తులు భారీ సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నరేశాచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జయప్రదం చేయాలి

గణపురం, మార్చి 9 : ఈనెల 10న హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించే భాషా పండితుల ఆత్మీయ సమ్మేళనానికి తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, భాషా పండితులు హాజరై జయప్రదం చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైరి నరసింహాస్వామి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొన్నం ప్రభాకర్, విశిష్ట అతిథులగా మల్లు రవి